మాదకద్రవ్యాలకు

## యువత దూరంగా ఉండాలి

5





# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం। 25। జూలై। 2025 పేజీలు 6


# ఇందిరమ్మ లబ్ధిదారులకు 'ఐకేపీ రుణం'

4





## భోజనం బాగుంటుందా?

### విద్యార్థులతో కలెక్టర్ ...

### కస్తూర్బా పాఠశాల తనిఖీ

గాంధారి మండల కేంద్రంలో గురువారం రోజు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగావన్ పర్యటించారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో భోజనం బాగుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

గాంధారి జులై 25(ప్రజాజ్యోతి )

4

# అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

### ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం

### సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు

5



## మొక్కలు నాటిన మండల అధికారి



**కమ్మర్ పల్లి జులై 24,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కార్యాలయం ఆవరణలో గురువారం మండల ప్రతేక అధికారి సాయగౌడ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాజా శ్రీనివాస్, ఎంఆర్ ఓ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ అరవింద్, ఫీల్డ్ అసిస్టెంట్ రమ, లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**ఇందల్వాయి ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామ ఊరు శివారులో ఉన్న మల్లన్న గుడికి వెళ్లే మార్గంలో విపరీతమైన దుర్వాసన వస్తుందని గ్రామస్తులు పరిశీలించడంతో రైల్వే ట్రాక్ దగ్గర సిమెంట్ తో కూడిన బిల్లల కింద గుర్తుపట్టలేని విధంగా శవం ఉండడంతో గుర్తుపట్టాలని విధంగా సంఘటన స్థలం విషాదంగా మారింది, తరచుగా ఈ మధ్యన రైలు పట్టాల మార్గంలోని మరణల సంఖ్య ఎక్కువ కావడం వల్ల దుండగులు ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటివరకు మృతి చెందిన వారి వివరాలు కానీ ఇతర వివరాలు కానీ ఎవరికి అంతుచికడం లేదు, ఈ దుర్ఘటనలకు పాల్పడిన దుండగులు ఎవరనేది తెలియాల్సి ఉంది.

## నేషనల్ సెమినార్ కు కన్స్యూమర్ రాష్ట్ర ప్రతినిధులు



**నిజామాబాదు ప్రజాజ్యోతిన్యూస్** 26న తిరుపతిలో జరిగే నేషనల్ సెమినార్ కు కన్స్యూమర్ రైట్స్ అండ్ ఇట్ అండ్ ఫుడ్ సదస్సుకు రాష్ట్ర ప్రతినిధులు మరి జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారని ఏ.ఐ.సీ.డబ్ల్యూ.సీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజుల రామనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు సీసీఐ. నేషనల్ చైర్మన్ డాక్టర్ అనంత శర్మ, ఏఐసీడబ్ల్యుసి, జాతీయ చైర్మన్ విఖ్యాత్ సేనై అధ్యక్షతన జరిగే సెమినార్కు రాష్ట్ర నాయకులు మరియు జాతీయ నాయకులు సాంబారాజు చక్రపాణి సీసీఐ నేషనల్ జనరల్ సెక్రెటరీ, మొగిలిచర్ల సుదర్శన్ సిసిసి సౌత్ జనరల్ సెక్రెటరీ అలాగే రాష్ట్ర నాయకులు ఏ సి డబ్ల్యూ సి తెలంగాణ జనరల్ సెక్రెటరీ రాజుల రామనాథం, సిసిఐ తెలంగాణ జనరల్ సెక్రెటరీ సందు ప్రవీణ్, సిసిసి సౌత్ ఇండియ వైస్ ప్రెసిడెంట్ తంగెనపల్లి శ్రీనివాస్ ఈ సెమినార్ లో పాల్గొనున్నారు. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో వస్తువు సేవల నాణ్యత, బంగారు వెండి ఆభరణాలపై ఆల్ మార్కింగ్ విధానము వినియోగదారుల యొక్క సమస్యలు ఎలా పరిష్కరించాలి, వినియోగదారుల సంఘాలు నిర్వహించే ఫిర్యాదుల పరిష్కారం, వినియోగదారుల కమిషన్ ( వినియోగదారుల కోర్టు )ల ప్రాధాన్యత లు తదితర విషయాలపై వినియోగదాల సమైక్య ఈ సదస్సులో వివరించడం జరుగుతుందని వాటిని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఈ సెమినార్ లో వివరించడం జరుగుతుంది.

## ఇవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి




బాల్కొండ జులై 24 ప్రజాజ్యోతి (రూరల్ ): ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి మరియు బాల్కొండ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ సార్ మహిళా పోలీస్ మమత అన్నారు. బాల్కొండ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీ టీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సార్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదినం



**రెంజల్, జులై 24(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను రెంజల్ మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనం మెచ్చిన నేత అని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలంగా ముందుకు సాగుతుందని, ఆయన నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని తెలిపారు. ఐటీ రంగంలో తెలంగాణ ను నెంబర్ వన్ స్థానంలో ఉంచిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందన్నారు. ఇలాంటి నాయకుడు ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ లు ఏకార్ పాషా, రాఘవేందర్, కాశం సాయిలు,సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, తెలంగాణ శంకర్, బుజ్జి, మౌలానా, రఫీక్,వినయ్, భూమేష్ నరేష్,ముఖిత్, హరి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ కు బర్త్ డే విషెస్ తెలిపిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్ జూలై 24 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాదర్ ఆఫ్ తెలంగాణ అయితే ఆయన తనయుడు, మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, అభివర్ణించారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్ లో గురువారం జీవన్ రెడ్డి ఆయనకు బర్త్ డే విషెస్ తెలిపారు.రాష్ట్ర ప్రజలకి సేవ చేయాలన్న సంకల్పం కేటీఆర్ లో మరింత పెరగాలని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. భగవంతుడి దీవెనలతో కేటీఆర్ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ సూర్యుడు కేసీఆర్ బాటలోనే కేటీఆర్ అడుగులు వేస్తూ, తెలంగాణ ద్రోహుల గుండెల్లో పిడుగులు కురిపిస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న కేటీఆర్ సర్కారుకు కొరకరాని కొయ్యగా మారారనే అక్కడితోనే ఆయనపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

## రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి గౌడ్

నిజామాబాదు ప్రజాజ్యోతి న్యూస్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ ,అన్ని జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శు లకు మరియు వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు హృదయపూర్వక నమస్కారాలు ఈరోజు పేటా టిఎస్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి గౌడ్ గారల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులు శాంక్షన్ లేని 1804 ఉన్నత పాఠశాలలో నూతనంగా పి ఇ టీ/ ఎస్ ఏ ఫిజిక్స్ పోస్టులు మంజూరు చేయాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారిని మరియు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్రీ లింగయ్య గారిని కలిసి వినతి చేయడం జరిగింది. 1804 ఉన్నత పాఠశాలలో నూతన వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులను సాంక్షన్ చేయించి ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ , వనపర్తి జిల్లా శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు చంద్రయ్య , జనగాం జిల్లా శాఖ అధ్యక్షులు ప్రవీణ్ , హైదరాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ మరియు మహబూబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఐలయ్య మొదలగువారు పాల్గొన్నారు.



## కంప్యూటర్లు, ప్రింటర్ల వితరణ



**నిజామాబాదు ప్రజాజ్యోతి న్యూస్** ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టాపూర్ వాస్తవ్యులు శ్రీ ఏనుగుల దయానంద రెడ్డి భీంగల్ మండలం లోని చేంగల్ ఉన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లను శ్రీ రాజకుమార్ పిడి గారు మరియు న్యావనంది గణేష్ గార్ల ద్వారా పాఠశాలకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ఏనుగుల దయానంద రెడ్డి గారు మోర్తాడ్ మండలం లోని మహాత్మా జ్యోతి బాపులే బాలుర గురుకుల పాఠశాలకు 25 డెస్క్ బెంచీలు శ్రీ రాజకుమార్ పిడి గారి ద్వారా పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీయుత గౌరవనీయులైన ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాదాత శ్రీ ఏనుగు దయానంద రెడ్డి గారు చిట్టాపూర్ వాస్తవ్యులు . వారు జడ్పిహెచ్ఎస్ మంథని మండలం ఆర్మూర్ పాఠశాలకు లిరెండు కంప్యూటర్లు మరియు ఒక ప్రింటర్ శ్రీ పీడీ రాజుకుమార్ సార్ గారి ద్వారా వితరణగా ఇవ్వడం జరిగింది . వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తరఫున అనంత కోటి వందనాలు ,కృతజ్ఞతలు శ్రీ ఏనుగుల దయానంద రెడ్డి గారు ముప్కాల్ పాఠశాలకు కంప్యూటర్లు ప్రింటర్ల వితరణ పారిశ్రామికవేత్త చిట్టాపూర్ వాస్తవ్యులు శ్రీ ఏనుగుల దయానంద రెడ్డి గారు ముప్కాల్ మండలం లోని ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మూడు కంప్యూటర్లు

మరియు ప్రింటర్లను శ్రీ రాజకుమార్ పిడి గారు మరియు న్యావనంది గణేష్ ట చిట్టాపూర్ మాజీ సర్పంచ్ఊ గార్ల ద్వారా పాఠశాలకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారికి ప్రధానోపాధ్యాయులు ఎం గంగారాం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదినం



**ఎడపల్లి జూలై 24 (ప్రజాజ్యోతి).** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండలకేంద్రంలోని మంగళ్పహాడ్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరామ్, మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ లు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనం మెచ్చిన నేత అని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలంగా ముందుకు సాగుతుందని, ఆయన నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని తెలిపారు. ఐటీ రంగంలో తెలంగాణ ను నెంబర్ వన్ స్థానంలో ఉంచిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందన్నారు. ఇలాంటి నాయకుడు వంద జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో బి ఆర్ ఎస్ నాయకులు రవీందర్ గౌడ్, హుండీ నాగేందర్,అబ్దుల్ వహెబ్ భారీ,తాడేం కృష్ణ, సాయన్న, హన్మండ్లు, హాస్సేన్,రెడ్డి, బాబర్,నాగరాజు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



ఎడపల్లి క్రైం **జూలై 24 (ప్రజాజ్యోతి)** పశువుల కోసం చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి చనిపోయిన సంఘటన ఎడపల్లి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి గ్రామానికి చెందిన సాయల్ల మల్లయ్య అనే వ్యక్తి తన పశువులు బతుకమ్మ చెరువులో ఉన్నాయని వాటిని బయటకు తీసుకురావడానికని బుధవారం సాయంత్రం చెరువులో దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడని తెలిపారు.అతని గురించి చెరువులో ఎంత వెతికిన ఆచూకీ లభించడం లేదని అతని కొడుకు సాయల్ల చంద్ర శేఖర్ పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గురువారం ఉదయం సాయల్ల మల్లయ్య మృతదేహం బయటకు తేలిందని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందని అన్నారు.అనంతరం శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు



భిక్కనూరు **జూలై 24 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన ,వీరభత్తిని సిద్ధ రాములు ఇల్లు గురువారం తెల్లవారుజామున కూలిపోయింది .ఇంట్లోని సభ్యులు అప్రమత్తంగా ఉండడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తమను ఆదుకోవాలని బాధ్యత కుటుంబ సభ్యులు కోరారు.

## రామలింగేశ్వర ఆలయంలో భజన ...



భిక్కనూరు **జూలై 24 (ప్రజా జ్యోతి).** భిక్కనూరు మండల కేంద్రంలో ఉన్న స్వయంభు సిద్ధ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, మాస శివరాత్రి పురస్కరించుకొని భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లి హనుమాన్ భజన మండలి సభ్యులు బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు భజన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు కందడి బాల్ రెడ్డి సలహార దారు తక్కలు నర్సారెడ్డి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే ఫిర్యాదు చేయండి



భిక్కనూరు **జూలై 24(ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సమస్య ఉంటే 1912 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని, మండల విద్యుత్ శాఖ తెలిపారు.నిర్విరామంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు వైర్లు, స్తంభాలను ఎవరు ముట్టుకోకూడదని వ్యవసాయ బావుల వద్ద వరి నాట్లు వేసే రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## రేషన్ కార్డుల పంపిణీ



సదాశివనగర్ జూలై 24 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను గురువారం పంచాయతీ కార్యదర్శి సునంద, రేషన్ డీలర్ వనజ, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రేషన్ కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

## చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 24 బీబీపేట మండలం రైతు వేదిక లో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు బిజెపి మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు పోసు శివ కుమార్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు సంతోష్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పొన్నాల మల్లేశం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు దేవరాజ్,పిడుగు శ్రీనివాస్, వివిధ గ్రామ అధ్యక్షులు సూరు సురేష్, బట్టు రాజ్, స్వామిగౌడ్ అభిరీష్,కార్యకర్తలు రాము,సతీష్, వంశీ,శ్రీశైలం,ఆది రాజు బీబీపేట్ మండల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వైద్య పరీక్షలు



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 24 బీబీపేట మండల కేంద్రంలో గల కస్తూరిభాగాంధీ బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యార్థినిలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వర్షాకాలంలో వచ్చే వ్యాధులపైన ,వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపైన అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో మన బీబీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి %ణతీ% : శిరీష బీ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం టీమ్ %ణతీ%: మనోజ్ ,%ణతీ% సాధన , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మధ్య స్థాయిఆరోగ్య ప్రదాత రేఖ హెల్త్ సూపరువైసర్ ప్రభావతి స్థానిక ఆరోగ్యకార్యకర్త రాజేశ్వరి మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## తిప్పరం బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్



కామారెడ్డి ప్రతినిధి జూన్ జూలై 24.(ప్రజాజ్యోతి) గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పాల్గొన్నారు. తిప్పారం వాగుపై గల లో లెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినప్పుడు లో లెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది అయినా దృశ్య ఈసారి ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశించారు. వాగులో ఉన్న చెత్త చెదారం, బురదను తొలగించి వాగులో పైనుండి వచ్చే వర్షం నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికంగా వర్షాలు కురిసినప్పుడు జిల్లాలో గుర్తించిన 38 ప్రాంతాలు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలు ఉన్నాయని వాటితో పాటు బ్రిడ్జిలు, రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగులకు ఇరువైపులా బారికేడింగ్ చేయాలని అన్నారు.రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పోలీస్ శాఖ వారు బృందం ఏర్పాటు చేసుకొని కోఆర్డినేషన్తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

## వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలి



భిక్కనూరు జూలై 24 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, వేతనాలు సరిగ్గా అందకపోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు బుధవారం జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మహేష్ గౌడు కు వినతిపత్రం అందజేశారు.

## సమస్యలు పరిష్కరించాలి



భిక్కనూరు జూలై 24( ప్రజా జ్యోతి) బివిఎం జిల్లా కన్వీనర్ యశ్వంత్ మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశాడు. బుధవారం వామపక్షాల పిలుపుమేరకు భిక్కనూరు మండలంలోని పలు పాఠశాలలను బంద్ చేశారు .ఫీజు రీ ఇన్బర్స్మెంట్ ,ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థిని ,విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని దీనిపై వెంటనే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 24. బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి అంబేద్కర్ చౌరస్తా తడ్కోల్ చౌరస్తా వద్ద పూల మొక్కలు పంపిని చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, బోడ చందర్,గాండ్ల కృష్ణ,శివ సూరి, చాకలి మహేష్, చాకలి సాయిలు, కొండని రాము,శంకర్, సంజయ్ యాదవ్, పోల్కం గోపాల్,నాగరం సంజీవ్, సంగోజిపేట్ రాజు, నర్సింలు, జావీద్, సమీర్,గౌస్, మౌలా,బోర్లం సంజీవ్ తదితరులు పల్గొన్నారు.

## గజమాలతో భాస్కర్ రెడ్డికి సన్మానం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 24. ఈ సందర్భంగా సయ్యద్ ఇలియాస్ అలీ ఆధ్వర్యంలో భారీ గజమాల తో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు .పోచారం భాస్కర్ రెడ్డి భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయు ఆరోగ్యాలతో వందేళ్లు వర్ధిల్లాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న ఆయన వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ నాయకులు .ఈ కార్యక్రమం లో ఇబ్రహీం పేట్ మాజీ వార్డ్ సభ్యులు మొహమ్మద్ సమద్ శ్రీనివాస్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అందజేత

సదాశివనగర్ జులై 24 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం వజ్జపల్లి తండాకు చెందిన బానోత్ బీమా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. మెరుగైన వైద్య ఖర్చుల కోసం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో ఎమ్మెల్సీ కవితతో మాట్లాడి 2 లక్షల రూపాయల ఎల్ఓసిని ఇప్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం సదాశివనగర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి వారి ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. బాధితుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు

## బీబీపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన



బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 24 బీబీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ యం. పెరమాండ్లు సందర్శించి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, మరియు అధ్యాపకులతో సమావేశమై మాట్లాడారు. తదనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని డా. యం. పెరమాండ్లు విద్యార్థులకు సూచించారు... జూనియర్ కళాశాలకు అవసరమైన తన సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని... విద్యార్థులకు, అధ్యాపకులకు తెలియజేశారు...అనంతరం అధ్యాపకులు, జూనియర్ కళాశాల సాధన సమితి నాయకులు డా. తంగళ్ళపల్లి సంతోష్ గౌడ్, దేవునిపల్లి దేవరాజ్, పోసు శివకుమార్, విద్యార్థులు డా. యం. పెరమాండ్లును శాలువాతో సత్కరించారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి.



సదాశివనగర్ జులై 24 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బారాస నాయకులు విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ దేశాలను ఒప్పించి ఎన్నో కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ రాకకు అందరు స్వాగతించాలన్నారు. సదాశివనగర్, గాంధారి, రామారెడ్డి మండలాల నుంచి సకాలంలో కామారెడ్డి చేరుకొని ర్యాలీగా లింగంపేట్ కు నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్ లు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




దోమకొండ జూలై 24.(ప్రజా జ్యోతి)దోమకొండ మండలం రైతు వేదిక లో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తాచాటాలి

దోమకొండ జూలై 24.(ప్రజా జ్యోతి)గురువారం దోమకొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. మండల ఇన్చార్జ్ కుంట లక్ష్మారెడ్డి అండ్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలలో వుంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ స్థానిక సంస్థలలో ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.



## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఐకేపీ రుణం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్



కామారెడ్డి ప్రతినిధి జూలై 24. (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి మరియు ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారు.



## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ఎల్లారెడ్డి జూలై- 24 (ప్రజా జ్యోతి) ప్రతి ఉపాధ్యాయులు సమయపాలన పాటించని ఎంఈఓ రాజులు అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలో ఉన్న నాలుగు కాంప్లెక్స్ ల పరిధిలో ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి రాజులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని, డీఎస్సీ ఎఫ్ఆర్ఎస్ విద్యార్థులకు హాజరు ప్రతిరోజు తీసుకోవాలని ఎండిఎంఅప్ లో విద్యార్థుల హాజరు వివరాలు నమోదు చేయాలన్నారు.ఎఫ్ఎల్ఎన్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నిక్షిప్తం చేయాలని అలాగే ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాలైన చదవడం రాయడం, చతుర్విధ ప్రక్రియలు వచ్చేట్లు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, యాదయ్య, లింగమూర్తి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## భోజనం బాగుంటుందా?

### విద్యార్థులతో కలెక్టర్ ... కస్తూర్బా పాఠశాల తనిఖీ



**గాంధారి జులై 25(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలో గురువారం రోజు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగావన్ పర్యటించారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో భోజనం బాగుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శిల్పను విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని అడిగారు. గతేడాడిది 100% ఉత్తీర్ణత సాధించామని ఆమె పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా పూర్తిస్థాయి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమ చందన కు పచ్చదనం పెంపే లక్ష్యం గా పని చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలలోనూ సాధించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం తిప్పారం బ్రిడ్జి పరిశీలించారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధదారులు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ వరకు పూర్తయిన ఇల్లు బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్ధ నర్సింహారెడ్డి, మండల తాసిల్దార్ అధికారిని రేణుక చౌహన్, ఫారెస్ట్ రేంజ్ అధికారిని హేమచందన, మండల ఎంపీడీవో రాజేశ్వర్, మండల వ్యవసాయ అధికారి రాజలింగం, మండల విద్యాధికారి శ్రీహరి, ఎస్. ఐ ఆంజనేయులు మండల పంచాయత్ సెక్రెటరీ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

రాజంపేట జూలై 24 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణా రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివాహ సహాయ పథకాలు అయిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా వేలాది మంది కుటుంబాలు ఆర్థికంగా లబ్ధిపొందుతున్నాయని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జానకి, ఆరే లక్ష్మీనారాయణ, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గుర్రాల రాము, సీనియర్ నాయకులు పిట్ల శ్రీను, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎలక్షన్లలో కాషాయం జెండా ఎగరేయాలి

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 24 బీబీపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీబీపేట్ మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు నిన్నటి శాసనసభ ఎన్నికల్లో దేశ రాజకీయాల్లో చరిత్రలో నిలిచిపోయా మార్పు దిశగా కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు తీర్పునిచ్చారని బీజేపీ కార్యకర్తల కృషితో కి అవినీతి రహిత కామారెడ్డి నియోజకవర్గ ఏర్పాటు కోసం కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి ఇప్పటి ముఖ్యమంత్రి పోటీ చేసినప్పటికీ కూడా బీజేపీ నుండి పోటీ చేసిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ని ఎన్నుకోవడం జరిగిందన్నారు అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ, (సిద్ధాంతం) కార్యకర్తలకీ అవకాశం ఇవ్వాలని కోరారు అవినీతి రహిత నియోజకవర్గంగా చూడటమే రమణారెడ్డి, బిజెపి కార్యకర్తల లక్ష్యంమణి ప్రతి గ్రామంలో కార్యకర్తలు వార్డు మెబార్స్ నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, అన్ని స్థానలలో బీజేపీ జెండా గెలవడమే లక్ష్యంగా కార్యకర్తలు పోటీలో నిలబడి గెలవడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బండారు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు



## జాగో లంబాడా మారో నంగారా

**గాంధారిలో భారీ సమావేశం**



గాంధారి జులై 25(ప్రజాజ్యోతి) 2025 జూలై 27న ఆదివారం నాడు గాంధారిలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో లంబాడా హక్కుల పోరాట సమితి ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించనుంది. లంబాడా హక్కుల పోరాట సమితి గాంధారి మండల అధ్యక్షులు పరశురాం నాయక్ ఈ విషయాన్ని ప్రకటించారు.ఈ సమావేశానికి లంబాడా హక్కుల పోరాట సమితి ట్రైకార్ చైర్మన్ భేల్లయ్య నాయక్ అధ్యక్షత వహించనున్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్, స్థానిక ఎమ్మెల్యే మాదన్ మోహన్, మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చడం. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేయనున్నారు. గోర్ సమాజ్ యొక్క ధర్మ పరిరక్షణ గురించి చర్చించనున్నారు.2005 అటవీ చట్టంపై అవగాహన: 2005 అటవీ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. పోడు భూములు మరియు లావణి పట్టాలకు సంబంధించ. గిరి వికాస్ పోడు పట్టాలు, ఎస్టీ కార్పొరేషన్: గిరి వికాస్ పోడు పట్టాలు మరియు ఎస్టీ కార్పొరేషన్ గురించి సమాచారం అందించనున్నారు.

లంబాడీ హక్కుల పోరాట సమితి గాంధారి మండల అధ్యక్షులు పరశురాం నాయక్ మాట్లాడుతూ, పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి గిరిజన యువతీ యువకులు, సోదరులు అందరూ ఈ ముఖ్యమైన సమావేశంలో పాల్గొని "మన హక్కులను మనమే కాపాడుకుందాం" అనే నినాదంతో ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## చెక్కుల పంపిణీ



రామారెడ్డి జూలై 24 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రం అన్నారం గ్రామం లోని రైతు వేదికలో గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పలు గ్రామాలకు సంబంధించిన 18 చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మండల తాసిల్దార్ ఉమ లత, ఆర్ ఐ. బి రవి కాంత్, సెక్రెటరీ సాగర్, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మత్స్యకార్మిక సంఘం గాంధారి మండల నూతన కమిటీ ఎన్నిక



**గాంధారి జులై 25(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలో తెలంగాణ మత్స్యకార్మిక సంఘం నూతన కమిటీ గురువారం ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు రఘుపతి నవీన్,మండల ప్రధాన కార్యదర్శి రఘుపతి సాయికుమార్, ఉపాధ్యక్షులు మోతే సత్యనారాయణ, సిహెచ్ సంజీవులు (పెద్ద పోతంగల్),రఘుపతి నాగరాజు (గాంధారి), బాలకాశిర (గండిపేట్) సహాయ కార్యదర్శులు గొచ్చెల అంజయ్య (గండిపేట్),దుర్గి సాయిలు (పెద్ద పోతంగల్),రఘుపతి స్వామి (గాంధారి) ఈ నూతన కమిటీ గాంధారి మండలంలోని మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నుకున్నామని వారు తెలిపారు.

## రేషన్ కార్డుల పంపిణీ



గాంధారి జులై 25(ప్రజాజ్యోతి) గాంధారి మండలం కరక్‌వాడి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ గురువారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఈ రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉమ్మాజీ భాస్కర్ రావు మాట్లాడుతూ.. ఈ కార్డులు పేద ప్రజలకు వరం లాంటివని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైతరి సంతోష్, సుధాకర్ రావు, చిన్నోళ్ల బాపురావు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

**ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం**



సదాశివనగర్ జూలై 24 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. గురువారం కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటివరకు 97 అడ్మిషన్లు జరగగా అడ్మిషన్ల సంఖ్య 120 వరకు పెంచే విధంగా మళ్లీ అడ్మిషన్ డ్రైవ్ చేపట్టాలని అధ్యాపకులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో నీట్, జేఈఈ, ఈ ఏపీ సెట్, క్లాట్, సిఏ కు సంబంధించి ఫిజిక్స్ అనేక ఆన్లైన్ క్లాసులు విద్యార్థులకు ఉచితంగా కల్పిస్తున్నమని ఇలాంటి అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నప్పటికీ పదో తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకునే విధంగా గ్రామాలకు వెళ్లి వారి యొక్క విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామాలలో అధ్యాపకులు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ కు ఆదేశించారు. కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల అభివృద్ధికి మరియు విద్యార్థులు మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా అధ్యాపకులు సహకరిస్తామని ఇంటర్ విద్యలో ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ప్రతి గ్రామాలలో వెళ్లి అడ్మిషన్ డ్రైవ్ చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



నాగిరెడ్డిపేట్,జులై24(ప్రజాజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు,నాయకులందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.మండలంలోని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలను నాయకులను సూచించారు .ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మండల ఉపాధ్యక్షులు సుధాకర్,మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీరాంగౌడ్,వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ




భిక్కనూరు జూలై 24( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్, గురుజకుంట, బస్వాపూర్ ,పెద్ద మల్లారెడ్డి ,భగీరథి పల్లి ,కంచర్ల లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ,....కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని సంక్షేమ పథకాల అమలులో ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**ఎస్సై లావణ్య**



రామారెడ్డి జూలై 24 (ప్రజా జ్యోతి) రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేరాలు,డ్రగ్స్ మాదక ద్రవ్యాలు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాల నివారణ పై కార్యక్రమం కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి పోలీస్ కళాబృందంచే రామారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ లావణ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా షి టీమ్స్ నెంబర్ 8712686094 సైబర్ నేరాలపై అవగాహన టోల్ ఫ్రీ 1930, అత్యవసర సమయంలో 100 కాల్ చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాల పట్ల అవగాహన కల్పించారు. బరోసా టీం నెంబర్ టోల్ ఫ్రీ 1098 కు చేయాలి. యువతి యువకులు తల్లి తండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సేల్ ఫోన్స్ యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. సామాజిక అంశాలపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామరెడ్డి ఎస్సై లావణ్య, బ్లూ కోట్స్, కళాశాల ప్రిన్సిపాల్ పి. నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏం.రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి,యు.శేషారావు లు,పాటల మాటల ద్వారా విద్యార్థినీ విద్యార్థుల కు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



గాంధారి జులై 25(ప్రజాజ్యోతి) గాంధారి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గము ఏకగ్రీవంగా గురువారం రోజు ఎన్నుకోబడం జరిగిందని వారు తెలిపారు. గాంధారి మండల అధ్యక్షుడిగా నల్లగారి నవీన్ రెడ్డి మరియు కార్యదర్శిగా శేఖర్ క్యాషియర్ గా సాయి కుటుంబ భరోసా ఇంచార్జ్ గా హనూక్ ఎన్నుకోవడం జరిగిందన్నారు. గాంధారి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులందరూ మరియు జిల్లా కార్యదర్శి హారాలే సురేష్ రావు గ ఆధ్వర్యంలో ఎన్నుకోబడము జరిగిందని తెలిపారు. గాంధారి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యులందరూ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష సెక్రటరీ క్యాషియర్ కుటుంబ భరోసా ఇంచార్జ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## మండల సమైక్య సమావేశం



బిక్కనూరు జూలై 24( ప్రజా జ్యోతి) ఈరోజు బిక్కనూరు మండల సమైక్య సమావేశంలో ఏపిడి విజయలక్ష్మి మాట్లాడుతూ..... వృద్ధుల సంఘాలు, వికలాంగుల సంఘాలు, మరియు కిశోర బాలికల సంఘాలు తయారు చేసి బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి బ్యాంకు లింకేజీ చేయాలి అని మరియు శ్రీనిధి తీసుకునే వారికి జీవనోపాదులకు ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.పాడి రైతులు గేదలు కొనుగోలు చేసే దిశగా ముందుకు సాగాలని లోన్ బీమా పథకం గురించి సభ్యులకు తెలియజేయాలని, ఇందిరమ్మ ఇళ్లకు లోన్ ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని తెలియజేయడం జరిగింది.నిరక్షరాస్యత నిర్మూలన కొరకు ప్రబుత్వం చేపడుతున్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలు 100% అక్షరాస్యత సాధించాలని గ్రామ సంఘాల అధ్యక్షురాలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎం కిరణ్, ఎంఎస్ అధ్యక్షురాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన



గాంధారి, జూలై 25 (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి షేక్ సలాం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి



**కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్**

ఎల్లారెడ్డి జూలై- 24 (ప్రజా జ్యోతి) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని, పోటీకి అవకాశం కల్పించాలని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదికాలాలపాటు ప్రజా శ్రేయస్సుకు పనిచేయాలంటే గ్రామాల్లో యువతకు చాన్స్ ఇవ్వాలని కోరారు. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదని చెప్పారు. ఎల్లారెడ్డి మండల పరిధిలో యువకులకు స్థానిక ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పోటీకి అవకాశం కల్పించాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో స్థానికంగా బలం కలిగిన కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డి మండల పరిధిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో పార్టీ శ్రేణులు, యువనాయకులు బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర స్థాయిలో ఏఐసీసీ అగ్రనేత లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మార్గదర్శనంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయాలన్నిటిని నిశితంగా గమనించి.. యువతకు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో హైయెస్ట్ ప్రయారిటీ ఇచ్చి.. పోటీకి పెద్దపీట వేయాలని కోరారు. పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువత చక్కగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం పరిశీలించాలని అభ్యర్థించారు.

**పథకాలను గడపగడపకు తీసుకెళ్తాం**

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక ఎన్నికల్లో గడపగడపకు తీసుకెళ్తామని అన్నారు. పల్లె ప్రజలతో సంబంధం ఉన్న ప్రతి పథకాన్ని ఇంటింటికి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారానికి యువత సిద్ధం కావాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డ్, అదేవిధంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని దిశ నిర్దేశం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ఉపాధ్యక్షులుకి కిరణ్ తేజ, జనరల్ సెక్రెటరీ మహిపాల్, యూత్ పట్టణ అధ్యక్షులు సిద్దు, ప్రకాష్, రమేష్, భాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదినం

నాగిరెడ్డిపేట్,జులై24(ప్రజాజ్యోతి): రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్లో కేక్ కట్ చేసి కేటీఆర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.పలువురు మాట్లాడుతూ... మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్రం ఐటి రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. అలాగే అభివృద్ధిలో కుంటుపడ్డ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని దీమాను వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాపరెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,నాయకులు దుర్గా రెడ్డి,వంశీకృష్ణ గౌడ్ ,కృష్ణ, మురళి, హనుమంత్ రెడ్డి, కాంత్ రెడ్డి, లక్ష్మీకాంతం,బాబురావు,శ్రీనివాస్ గౌడ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

**గాంధారి, జూలై 25 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులకు పరిసరాల పరిశుభ్రత, చేతులు కడుక్కునే విధానం, సీజనల్ వ్యాధులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, ఉపాధ్యాయ సిబ్బంది, పీహెచ్సీ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



సదాశివనగర్ జూలై 24 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

భిక్కనూరు జులై 24 (ప్రజా జ్యోతి)

భిక్కనూరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం సిఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ ....పేద ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు ,లబ్ధిదారులు, బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాగిరెడ్డిపేట్,జులై24(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలంలోకి గోలిలింగాల గ్రామానికి చెందిన బుర్రకాయల ప్రవీణ్ కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 11 వేల రూపాయల చెక్కును గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారునికి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మల్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని,ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో గ్రామాల్లో నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతూ సీఎంఆర్ చెక్కులు కూడా అనునిత్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామా నాయకులు సురేందర్ గౌడ్,బాబు పాల్గొన్నారు.

